వెల్దండ మండలంలోని పెద్దాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు కొండల్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.. వెల్దండ, జనవరి 7

చెంచుపెంటల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

వీసీలో పాల్గొన్న కలెక్టర్ బదావత్ సంతోష్

- **కలెక్టర్ బదావత్ సంతోష్**

నాగర్‌కర్నూల్, జనవరి 7 : చెంచుపెంటల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, చెంచుల ఆరోగ్య పరిరక్షణ, ఆర్థిక, విద్యారంగాల్లో అభివృద్ధి స్వావలంబనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ రాజ్‌భవన్ నుంచి గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. సమావేశంలో గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై కలెక్టర్, ప్రిన్సిపల్ సెక్రటరీ కిషోర్‌కి వివరించారు. వీసీలో కలెక్టర్ నల్లమల ప్రాంత చెంచుపెంటల్లో నివసించే చెంచుల జీవన స్థితిగతులు, ఆర్థికజీవన విధానంలో సమూల మార్పులను తీసుకుచ్చేందుకు కృషిచేస్తున్నామన్నారు. గవర్నర్ దత్తత తీసుకున్న చెంచుపెంట గ్రామాల చెంచు ప్రజలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అవసరమైన వనరులను సమకూరుస్తూ ఆర్థికంగా, విద్యాపరంగా వారికుటుంబాలను మెరుగుపరిచేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని తెలిపారు.

మరింత భద్రత కల్పించడమే పోలీసుల లక్ష్యం

మాట్లాడుతున్న అదనపు ఎస్పీ రామేశ్వర్

- **అదనపు ఎస్పీ రామేశ్వర్**

వెల్దండ, జనవరి 7 : ప్రజలకు మరింత భద్రత పెంపొందించడమే పోలీస్‌శాఖ లక్ష్యమని అదనపు ఎస్పీ రామేశ్వర్ అన్నారు. మంగళవారం ఎంజీ కాలనీతండాలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ నిర్వహించారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు, వెల్దండ సీఐ విష్ణునవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇండ్లలో సోదాలు నిర్వహించారు. పరిసరాలు, ద్విచక్రవాహనాల పత్రాలు పరిశీలించారు. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు, 2గంటలపాటు ఇండ్లసోదాలు చేయగా 35వాహనాలతో పాటు రూ.20,500 వేల విలువ మద్యాన్ని సీజ్‌చేశారు. ఈ సందర్భంగా.. ఏఎస్పీ రామేశ్వర్ గ్రామస్తులతో ముఖాముఖిగా మాట్లాడారు. తండాలో ఎవరైన అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

చేపల విక్రయ వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

కల్వకుర్తి, జనవరి 7 : ఇందిరా మహిళా శక్తిలో భాగంగా ఐదుమహిళా సంఘాలకు మంజూరైన చేపలవిక్రయ సంచార వాహనాలను మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభించారు. వెల్దండ మండలంలోని చెర్కూర్‌ఐక్య సహకార సంఘం శాంతమ్మ, విజయా మహిళాసంఘం భాగ్యమ్మ, చైతన్య మహిళాసంఘం సత్యమ్మ, సంతోష మహిళాసంఘం జంగమ్మ, గంగపుత్రసంఘం బాలమణికి చేపలవిక్రయ సంచారవాహనాలు మంజూరయ్యాయి. వాహ నం ఖరీదు రూ.10 లక్షలు కాగా ఇందులో పీఎం మత్స్యసంపద యోజన నుంచి 60 శాతం రాయితీ (6లక్షలు) ఉందని మిగతా రూ.4లక్షలు సభ్యులు వాటా అని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలత, ఏపీఎం రాములు, సీసీ గెల్వలమ్మ, యాదగిరి, రాములయ్యతో పాటు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితమే కళాశాలలు ఏర్పాటు

కొల్లాపూర్ రూరల్, జనవరి 7 : పాలమూరు యూనివర్సిటీలో విద్యార్థుల పోరాటాల ఫలితంమే లా, ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేశారని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం పట్టణంలోని పీజీ కళాశాలలో విద్యార్థుల సమక్షంలో ప్రిన్సిపాల్ మార్కోపోలోనియస్ ఆధ్వర్యంలో విజయోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ విద్యార్థి జిల్లానాయకుడు. శేఖర్, బీఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు దాసు, పరమేష్, బీసీ విద్యార్థి నాయకుడు భరత్‌యాదవ్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఉప్పునుంతల, జనవరి 7 : మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని స్థానిక ఎస్సై వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం దేవదారికుంట తండాలో క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలుపుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అనంతారెడ్డి

ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

తాడూరు, జనవరి 7 : మండలంలోని ఎట్టిధార్‌పల్లికి చెందిన బీరయ్య అనే వ్యక్తి తన ట్రాక్టర్‌తో మంగళవారం తెల్లవారుజామున దుందుభి నదిలో నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను నింపుకొని అక్రమంగా తరలిస్తుండడంతో ఐతోల్ సమీపం వద్ద పట్టుకున్నట్లు ఎస్సై గురుస్వామి తెలిపారు. అనుమతులు లేకపోవడం వల్ల బీరయ్యపై కేసు నమోదు చేయడంతోపాటు అక్రమ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేశారు.

వాణిజ్య పంటల వైపు మొగ్గు

బల్మూరు, జనవరి 7 : ఆదివాసి గిరిజన చెంచురైతులు వాణిజ్యపంటల వైపుమొగ్గు చూపాలని కోనేరు సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ పెద్దులయ్య అన్నారు. మంగళవారం ఆదివాసి చెంచులను సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో తక్కువ విస్తీర్ణంలో వివిధ రకాల పంటలను సాగుచేసి అధికఆదాయాన్ని పొందుతున్న రైతులతో ముఖాముఖి మాట్లాడించడం జరిగిందన్నారు. ఒకే రకమైన పంటలకు స్వస్తి పలకాలన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్, ఎల్లేశ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **KOTHAKAPU SARADHA** R/o H.No: 9-130, Putanpally Village, Gadwal Mandal, Jogulamba Gadwal Dist. T.G., here by state that my name was recorded in my husband Passport No.**M 6349141** as **KATTA KAPU SHARADHA** W/o **KATTA KAPU BHEEM REDDY.** I have changed my name as **KOTHA KAPU SARADHA** W/o **KOTHA KAPU BHEEM REDDY**

NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

రైతుభరోసాపై కాంగ్రెస్ మోసం

- *ఎన్నికల హామీ ప్రకారం ఇవ్వాలి*
- *తిమ్మాజిపేటలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా*

తిమ్మాజిపేటలో ఆందోళన నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిమ్మాజిపేట, జనవరి 7 : ఎన్నికల ముందు రైతులకు ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.15వేలు ఇస్తామన్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చడం రైతులను మోసం చేయడమేనని బీఆర్ఎస్ నాయకులు దుయ్యబట్టారు. సీఎం రైతుభరోసా కింద రూ.12వేలు మాత్రమే ఇస్తామని మాట మార్చడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి ఆందోళన నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ గద్దె దిగాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ అధికారం చేపట్టిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారన్నారు. ఆరు గ్యారెంటీల అమలు అటకెక్కించారని, రుణమాఫీ కొందరికే చేశారన్నారు. ఇది ప్రజాపాలన కాదని రాబంధుల పాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఉచితకరెంటు, సాగునీరు, రైతుబంధు లాంటి పథకాలతో రైతులకు అండగా నిలబడితే నేడు మాత్రం రైతుకు అడుగడుగునా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. రైతుకు గోస ప్రభుత్వానికి తగులుతుందన్నారు. రేవంత్ సర్కారుకు త్వరలో బుద్ధిచెప్పే రోజు వస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జోగు ప్రదీప్,నాయకులు రవీంద్రనాథ్‌రెడ్డి, వేణుగోపాల్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, హుస్సేని, రాందేవ్‌రెడ్డి, స్వామి, మోహనచారి, నరేందర్‌రెడ్డి, వెంకటయ్య, హనుమంతు, బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరుగ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలం

కోడేరులో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

ఆర్డీవోకు వినతిని అందజేస్తున్న సీపీఎం నాయకులు

కోడేరు, జనవరి 7 : కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంతో పూర్తిగా విఫలమైందని, రైతుభరోసా కింద ఎకరానికి రూ.15వేలు ఇవ్వాలని మండల సీపీఎం కార్యదర్శి నర్సింహా డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలకు విరుద్ధంగా రాష్ట్ర మంత్రి వర్గం ఎకరాకు రైతుభరోసా కింద రూ.12వేలు మాత్రమే ఇవ్వాలని తీర్మానించడానికి నిరసనగా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం స్థానిక బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతు రుణమాఫీ పథకం కూడా పూర్తిస్థాయిలో అమలుకాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కోడేరు సింగిల్‌విండోలో 1,400 మంది రైతులకు రుణమాఫీ కాలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రవి, కాకం వెంకటయ్య, యాలాల రవి, వెంకటమ్మ, శివశంకర్, వరప్రసాద్ పాల్గొన్నారు.

దగా చేస్తున్న కాంగ్రెస్

కల్వకుర్తి రూరల్, జనవరి 7 : అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఒక ఎకరాకి రైతుభరోసా కింద రూ.15 వేలు అందిస్తామని చెప్పి రూ.12వేలను అందిస్తామని చెప్పడం రైతులను ప్రజలను మోసం చేయడమేనని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్డీవో శ్రీనుకు డిమాండ్ల రూపంలో వినతిని అందజేశారు. కార్యక్రమంలో ఆంజనేయులు, పరుశురాములు, బాల్‌రెడ్డి, ఆంజనేయులు, కిశోర్, బాలస్వామి, జమాలుద్దీన్, అశోక్, రామకృష్ణ, చెన్నయ్య, ఉన్నారు.

ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలి

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 7 : ప్రజాప్రభుత్వం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన రైతుభరోసా హామిని వెంటనే అమలు చేయాలని ఎకరాకు రూ.15వేలు చెల్లించాలని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు గీత. జిల్లాకమిటీసభ్యులు పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, జనవరి 7 : రైతుభరోసా రూ.15వేలు వానాకాలం పంటతో కలిపి రైతుల ఖాతాల్లో జమ చేయాలని మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో నాయకులు తాసీల్దార్ ప్రమీలకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో శ్రీరాములు, హుస్సేన్, బాలమణి, చిన్నరవి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో తాసీల్దార్‌కు వినతిపత్రం..

విద్యార్థులకు సన్మానం చేసిన ఉపాధ్యాయులు

ప్రతిభచాటిన బాణాల విద్యార్థులు

బల్మూరు, జనవరి 7 : మండలంలోని బాణాల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు కరాటే, కుంఫూ, తైక్వాండో చాంపియన్ 2025లో జీడిమెట్లలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చాటారని హెచ్ఎం తిరుపతయ్య మంగళవారం తెలిపారు. ఆదివారం నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు చరణ్, గణేశ్, మొదటి స్థానంలో, ఉదయ్‌కుమార్, ఆంజనేయులు, జగన్ ద్వితీయస్థానంలో బహుమతులు గెలవడం జరిగిందన్నారు.

ఆంధ్రా జాలర్లకు విముక్తి

విముక్తి కల్పించిన ఎస్సై, స్వచ్ఛంద సంస్థ సభ్యులు

పెంట్లవెల్లి, జనవరి 7 : నాగర్‌కర్నూల్ జిల్లా జటప్రోలు, మంచాలకట్ట, వేంకల్, మల్లేశ్వరం గ్రామాల శివారులో పారుతున్న కృష్ణానదిలో చేపల వేట కొనసాగిస్తూ.. దళారుల చేతిలో చిత్రహింసలకు గురవుతున్న ముగ్గురికి వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించిన సంఘటన చోటు చేసుకున్నది. బాధితుల కథనం మేరకు.. కృష్ణానదిలో అలవి వలలతో చేపల వేట జోరుగా సాగుతోంది. అయితే ఇందుకోసం ఆంధ్రా నుంచి జాలర్లను ఇక్కడకు కొందరు దళారులు తీసుకొస్తుంటారు. వీరితో చేపల వేట కొనసాగిస్తూ తెలంగాణ సంపదను దోచుకుంటున్నారు. ఈ పని చేసేందుకు జాలర్లకు డబ్బు ఆశ చూపి యథేచ్ఛగా నిషేధిత వలలతో వేట కొనసాగిస్తున్నారు. వీరిలో కొందరు పనిచేయకుంటే వారిని చిత్రహింసలకు గురిచేస్తుండడంతో వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని వేటకు వెళ్తున్నారు. అయితే వీరిలో కొందరు బాధలు భరించలేకపోతున్నామని వారి కుటుంబ సభ్యులకు ఫోన్లు చేసి కన్నీరు పెట్టుకొన్నారు. చలించిపోయిన వారు ట్రేడ్ యూనియన్ స్వచ్ఛంద సంస్థను ఆశ్రయించారు. దీంతో మంగళవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో సంస్థ సభ్యులు పెంట్లవెల్లి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఎస్సై రామన్‌గౌడ్‌కు విన్నవించారు. దీంతో ఆంధ్రాకు చెందిన సుభాని, శ్రీమన్నారాయణ, సలీంను వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించారు. దీంతో స్టేషన్ వద్ద కుటుంబీకులు వారిని సంతోషంతో కలుసుకొన్నారు. మాతోపాటు చాలా మంది వెట్టి చాకిరీ చేయలేక చిత్రహింసలకు గురవుతున్నారని తెలిపారు.

పురపాలికలకు పెద్దపీట వేసిన బీఆర్ఎస్

సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్

- **మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం**

కల్వకుర్తి, జనవరి 7 : పురపాలికలకు బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగమని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పేర్కొన్నారు. మౌలిక వసతులు కల్పనతో పాటు అభివృద్ధి పనులకు ఇతోధికంగా నిధులు కేటాయించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కేసీఆర్ హయాంలో కల్వకుర్తి మున్సిపాలిటీకి టీయూఎఫ్ఐడీసీ నుంచి మంజూరైన రూ.10కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. తిమ్మరాశిపల్లిలో చేపట్టిన సీసీరోడ్ల పనులను మున్సిపల్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. టీయూఎఫ్ఐడీసీ నిధులు కేసీఆర్ ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు మంజూరు చేసిన విషయాలను గుర్తు చేశారు. పార్కుల సుందరీకరణ, ఓపెన్‌జిమ్‌లు, సెగ్రిగేషన్ వ్యవస్థ ఇలా ఎంతో అభివృద్ధి సాధించిందని, ఇదం తా అప్పటి పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ఘనత అన్నా రు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమూద్‌షేక్, ఏఈ షబ్బీర్, వైస్ చైర్మన్ షాహెద్, కౌన్సిలర్ రవి, మాజీ సర్పంచ్ పర్వత్‌రెడ్డి, నాయకులు ప్రశాంత్‌రెడ్డి, సూరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హమాలీలపై మొండివైఖరి వీడాలి

అచ్చంపేటలో హమాలీలను అరెస్టు చేస్తున్న పోలీసులు

కొల్లాపూర్ రూరల్, జనవరి 7 : సివిల్‌సప్లై హమాలీలపై మొండివైఖరి వీడి నూతన రేట్లు పెంపు జీవో విడుదల చేసి, పెంచిన రేట్లను అమలు చేసి వారికి న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా యూనియన్ కార్యదర్శి ఈశ్వర్ డిమాండ్ చేశారు. మంగళవారం కొల్లాపూర్ స్టాక్ పాయింట్ వద్ద సమ్మె చేస్తున్న హమాలీల నిరవధిక సమ్మె ఏడో రోజుకు చేరింది. కార్యక్రమంలో సం ఘం అధ్యక్షుడు బురాన్, కుర్మయ్య, గోపాల్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న హమాలీల సమ్మె

బిజినేపల్లి, జనవరి 7 : స్టాక్‌పాయింట్ వద్ద మంగళవారం సివిల్‌సప్లయ్ కార్మికుల సమ్మె కొనసాగింది. సీఐటీయూ నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ.. హమాలీ కార్మికులకు బోనస్‌గా రూ.6,500 నుంచి 7,500 పెంచి ఇస్తామని, నూతనరేట్లను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో శివ, మహేశ్, మల్లేశ్ ఉన్నారు.

అరెస్టు చేయడం సరైంది కాదు

కల్వకుర్తిలో మాట్లాడుతున్న కేవీపీఎస్ నాయకులు

కల్వకుర్తి రూరల్, జనవరి 7: న్యాయ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్న సివిల్‌సప్లై హమాలీలను అరెస్ట్ చేయడం సరైంది కాదని కేవీపీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పరుశురాములు అన్నారు. గోదాంవద్ద నిరసన కార్యక్రమానికి వారు మద్దతు పలికారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లాఅధ్యక్షుడు ఆంజనేయులు ఉన్నారు.

అరెస్టులను ఖండించాలి

అచ్చంపేట రూరల్, జనవరి 7 : హమాలీ కార్మికుల సమ్మెను పోలీసులు విచ్ఛిన్నం చేసి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేశ్ మంగళవారం ఖండించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్, కార్మికులు పెద్దజంగయ్య, చంద్రయ్య, రేణయ్య, తిరుపతయ్య, బాలస్వామి, సైదులు పాల్గొన్నారు.

బిజినేపల్లిలో సమ్మెకు పాల్గొన్న హమాలీలు

కొల్లాపూర్‌లో సమ్మెచేస్తున్న హమాలీలు

అక్రమంగా తరలిస్తున్న రూ.1.38లక్షల బెల్లం పట్టివేత

పట్టుబడిన కారు, వ్యక్తితో ఎక్సైజ్ అధికారులు

అచ్చంపేట, జనవరి 7 : సారా తయారీకోసం అక్రమంగా బెల్లం తరలిస్తున్న కారును మండలంలోని హాజీపూర్ ప్రాంతంలో మంగళవారం ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. సారాతయారీ కోసం హైదరాబాద్ నుంచి ఉప్పునుంతల మండలం దేవదారికుంటతండా గ్రామానికి చెందిన కారులో బెల్లం తరలి వెళ్తుందనే సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో సూరకృష్ణ బృందం కలిసి మాటువేసి కారును స్వాధీనం చేసుకున్నారు. తనిఖీలు నిర్వహించగా 21బ్యాగుల బెల్లంసంచులు కనిపించాయి. ఒక్కొక్క బ్యాగులో 30కేజీల బెల్లం ఉంటుందని మొత్తంగా 680 కేజీలఅలం, 10లీటర్ల సారా లభించిందని సీఐ కృష్ణ తెలిపారు. శివ అనే వ్యక్తి తన మారుతి కారులో బెల్లం, అలంను తీసుకొని వెళ్తున్నట్లు అంగీకరించినట్లు తెలిపారు. బెల్లం, అలం, కారుతో కలిపి రూ.1.38 లక్ష విలువ ఉంటుందని తెలిపారు. గ్రామాలు, తండాల్లో యువకులు బెల్లం వ్యాపారాన్ని వృత్తిగా చేసుకొని రవాణా చేస్తున్నారని అలాంటి వారిపై గట్టి నిఘా పెట్టామన్నారు. బెల్లంకారును పట్టుకున్నబృందం సీఐ కృష్ణ, ఎక్సైజ్ ఎస్సై సతీశ్, కానిస్టేబుళ్లు అంజనేయులు, బాలయ్య, నవీన్, బందిలాల్‌లను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబీ కమలాసన్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ గాయత్రిలు అభినందించారు.



విద్యార్థులతో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

పాఠశాలలు మెరుగుపర్చేలా చర్యలు

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 7 : నియోజకవర్గంలో పాఠశాలలకు వెళ్లి సమస్యలు పరిశీలిస్తున్నామని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం వనపట్ల ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు, ఎంపీడీవో కోటేశ్వర్, ఎంఈవో భాస్కర్‌రెడ్డి, క్లస్టర్ హెడ్మాస్టర్ కుర్మయ్య, హెచ్ఎం మహేశ్ పాల్గొన్నారు. కాగా పాతమార్కెట్‌యార్డు స్థలంలో నిర్మిస్తున్న మాంసం మార్కెట్ కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి పరిశీలించారు.

రోడ్డుభద్రతపై అవగాహన

నియమాలను వివరిస్తున్న ఎంవీఐ అశోక్‌కుమార్

కల్వకుర్తి, జనవరి 7 : రోడ్డుభద్రతా మాసోత్సవాల్లో భాగంగా కల్వకుర్తి రోడ్డు రవాణా ప్రాంతీయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని విస్‌డమ్ పాఠశాలలో రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎంవీఐ అశోక్‌కుమార్ విద్యార్థులకు ట్రాఫిక్ నిమయాలను వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బుద్ధవనంను సందర్శించిన ఎమ్మెల్యే

బుద్ధవనం సందర్శిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ, అధికారులు

అచ్చంపేట, జనవరి 7 : నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో ఉన్న బుద్ధవనంను మంగళవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ సందర్శించారు. బుద్ధుడి పాదాలు, జ్ఞానమందిరాన్ని టూరిజం అధికారులతో కలిసి సందర్శించారు. అధికారులు ఎమ్మెల్యేను స్వాగతం పలికి బుద్ధవనం గురించి ప్రాజెక్టర్ ద్వారా టూరిజం ప్రమోషన్స్, చేపట్టిన అభివృద్ధి తదితర అంశాలను వివరించారు. బుద్ధుడి సమగ్ర జీవిత చరిత్రను ఒకే ప్రదేశంలో ఆవిష్కరించేలా నాగార్జునసాగర్‌లో ప్రసిద్ధ బౌద్ధక్షేత్రాన్ని గొప్పగా నిర్మాణం చేపట్టారని కొనియాడారు. ప్రపంచానికి బౌద్ధ వాసరత్వం, సంస్కృతిని చాటి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలి

తిమ్మాజిపేట, జనవరి 7 : యాసంగిలో సాగుచేసిన పంటల నమోదును పకడ్బందీగా నిర్వహించాలని ఏడీఏ వాసు స్పష్టం చేశారు. మంగళవారం రైతువేదికలో ఏఈవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. యాసంగిలో రైతులు మొక్కజొన్న, వరి ఎక్కువగా సాగు చేశారని, ఇందులో మొక్కజొన్నకు కత్తెర పురుగు ఉధృతి ఉన్నదని దాని నివారణకు వేపకషాయం పిచికారి చేయాలన్నారు. వరిలో నాట్లు ఇప్పుడిప్పుడే ప్రారంభమైతున్నాయని, నారు మడులలో కార్పోప్యూరాన్ 3జి గుళికలు చల్లుకోవాలని, దీంతో పాటు నాటే సమయంలో కోనలు తుంచి నాటుకోవాలని సూచించారు. సమావేశంలో ఏవో కమల్‌కుమార్ ఉన్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్న జీహెచ్ఎం

ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న సత్యనారాయణశెట్టి

తిమ్మాజిపేట, జనవరి 7 : నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి చెందిన ఎంజేఆర్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్మించిన పాఠశాలకు ప్రకటించిన అవార్డును మంగళవారం ప్రదానం చేశారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలో 2022లో మర్రి రూ.3 కోట్లతో జెడ్పీ ఉన్నత పాఠశాలను పునర్నిర్మించారు. ఈ పాఠశాలలో తరగతి గదులు, ఫర్నీచర్, గ్రీన్ బోర్డ్‌లు, టాయిలెట్స్, విద్యుద్దీపాలు, ప్రహరీ, డైనింగ్‌హాల్‌తో పాటు అన్ని రకాలు వసతులు కల్పించారు. ఇటీవల జిల్లాలలో ఉన్నత పాఠశాలలో మౌళిక వసతులను పరిశీలించిన బిజ్ టీవీ అనే సంస్థ తిమ్మాజిపేట పాఠశాలకు ఉత్తమ అవార్డు ప్రకటించింది. ఈ నేపథ్యంలో సంస్థ ప్రతినిధులు మంగళవారం హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో జీహెచ్ఎం సత్యనారాయణశెట్టికి ప్రశంసా పత్రం, మెమెంటోను అందజేశారు.

విధులపై నిర్లక్ష్యంవహిస్తే చర్యలు తప్పవు

అమ్రాబాద్, జనవరి 7 : ఐకేపీ ఉద్యోగులు, గ్రామస్థాయి వీవోఏలు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు హెచ్చరించారు. మంగళవారం మండలకేంద్రంలోని రైతువేదికలో అమ్రాబాద్, పదర మండలాల ఐకేపీ మండల అధ్యక్షులు సరస్వతి, లింగమ్మల అధ్యక్షతన మహిళా సంఘాల కార్యవర్గ సభ్య